సిపిఎంకు విరాళాలిచ్చి ప్రోత్సహించండి: కందారపు మురళి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎంకు విరాళాలిచ్చి ప్రోత్సహించాలని సిపిఎం జిల్లా నేత కందారపు మురళి పిలుపు ఇచ్చారు. తిరుపతి జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సిపిఎం పార్టీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరిస్తున్నారని, ప్రజలు ఇతోధికంగా సాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిపిఎం తిరుపతి నగర కమిటీ ఆధ్వర్యంలో యశోదా నగర్ లో జరిగిన విరాళాల సేకరణలో కార్యకర్తలతో బాటు ఆయన పాల్గొన్నారు. ప్రజలకు డబ్బులిచ్చి రాజకీయాలను అవినీతి మయం చేసే బూర్జువా పార్టీలకు, సిపిఎం కు పోలిక లేదన్నారు. సిపిఎం ను ఆదరించి బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు టి. సుబ్రహ్మణ్యం, జి. బాలసుబ్రమణ్యం, కె. వేణుగోపాల్, మాధవ్, చిన్నా, బుజ్జి, విఎస్ మణ్యం, మల్లి ఖార్జున్, ఎన్ డి శ్రీనివాసులు, చంద్రశేఖర్ భాగవతార్, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

నారాయణస్వామి ఎక్సైజ్ గుమస్తా

- దోచుకోవడమే జగన్ మార్క్ పాలన
- 27 పథకాల ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం
- దొంగ ఓట్లకు బ్రాండ్ అంబాసిడర్ చెవిరెడ్డి
- పెద్దిరెడ్డి అక్రమాలు లెక్క పెడుతున్నా...
- ఎర్రచందనం దొంగలే వైసిపి అభ్యర్థులు
- జీడీనెల్లూరు సభలో నారా చంద్రబాబు

ప్రజాశక్తి - వెదురుకుప్పం, చిత్తూరు అర్బన్:

'డిప్యూటీ సిఎం నారాయణస్వామి ఓ ఎక్సైజ్ గుమస్తా.. పెద్దిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుర్చీల్లో కూర్చుంటే మన రాష్ట్ర డిప్యూటీ సిఎం నారాయణస్వామి ఎనకాల చేతులు కట్టుకుని 'జీహుజూర్' అని నిలబడతాడు. ఇది సామాజిక న్యాయమా? దోచుకో..దాచుకో నినాదంతో వైసిపి మార్క్ ప్రభుత్వం ముందుకెళుతోంది.. 27 పథకాల ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారు. ఎర్రచందనం స్మగ్లర్లనే జగన్మోహన్‌రెడ్డి అభ్యర్థులుగా నిలబెడుతున్నారు..' అని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ధ్వజమెత్తారు. 'రా కదలిరా' సభ జీడీనెల్లూరు నియోజకవర్గ కేంద్రం రామానాయుడుపల్లి గ్రామ సమీపంలో జరిగింది. చంద్రబాబునాయుడు మాట్లాడుతూ 'నా బీసీలు, నా దళితులు, నా మైనార్టీలు' అని ప్రతి సమావేశంలో చెప్పే జగన్మోహన్‌రెడ్డి దళిత ద్రోహి అని, 27 దళిత పథకాలను నాశనం చేశాడన్నారు. కొంతమంది వైసిపి అభ్యర్థులు అవినీతిపరులని పక్కన పెడుతున్నారని, పాపాల పెద్దిరెడ్డి నువ్వు అవినీతిపరుడు కాదా అని ప్రశ్నించారు. అంతర్రాష్ట్ర స్మగ్లర్ ఎర్రచందనం దొంగను చిత్తూరు ఎంఎల్‌ఎ అభ్యర్థిగా ప్రకటించిన ఘనత ముఖ్యమంత్రిదేనన్నారు. అవినీతి సొమ్మంతా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే చేరుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తేనే భవిష్యత్ బాగుంటుందన్నారు. తమ హయాంలో భారాలు తగ్గించి, ఆదాయాన్ని పెంచే విధంగా టిడిపి మ్యానిఫెస్టో ఉందన్నారు. మహిళా సాధికారిత కోసం టిడిపి కృషి చేసిందన్నారు. ఎన్నికల్లో బటన్ నొక్కితే జగన్ మైండ్ బ్లాక్ అవ్వాలన్నారు. ప్రజలకు సేవ చేసే వాలంటీర్లకు తాను వ్యతిరేకం కాదని, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ కొమ్ముగాసే వారిని వదిలేది లేదన్నారు. కరెంట్ ఛార్జీలు తొమ్మిదిసార్లు పెంచి 64 కోట్ల భారం ప్రజలపై మోపారన్నారు. 60 రూపాయల మద్యం బాటిల్ రెండు వందలు చేశారన్నారు.

జీడీనెల్లూరులో థామస్‌ను ఆశీర్వదించండి

జీడీనెల్లూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న థామస్‌ను ప్రజలు ఆదరించాలని పిలుపునిచ్చారు. దళితులకు జగన్ ద్రోహం చేశారన్నారు. జిల్లాలో ఎంఎస్‌బాబుకు, ఆదిమూలంకు అసెంబ్లీ టిక్కెట్లు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. పెత్తందార్ల ప్రభుత్వంలో దళితులపై ఆరువేల కేసులు పెట్టి, అనేక మంది దళితులను హత్య చేసిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. జిల్లాలోని మూడు ఎస్సీ నియోజకవర్గాల్లో ముగ్గురు సిట్టింగ్ ఎంఎల్‌ఎలను మార్చారంటే దళితులపై వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌కు ఉన్న ప్రేమ అర్థమవుతుందన్నారు. డిప్యూటీ సిఎం అగ్రకుల గుమస్తాగా ఉన్నారన్నారు. జీడీనెల్లూరులో డిప్యూటీ సిఎంను రీట్రాన్స్‌ఫర్ చేశారన్నారు. సత్యవేడు ఎంఎల్‌ఎ స్వయంగా పెద్దిరెడ్డి రోజుకు 200 ఇసుక టిప్పర్లను తమిళనాడుకు పంపుతున్నట్లు చెప్పారని, దీనికి సమాధానం చెప్పాలన్నారు. వైసిపికి పోటీ చేసేందుకు క్యాండెట్లు లేరని, నగరి ఎంఎల్‌ఎ మహిళల భద్రత పట్టించుకోదన్నారు. మున్సిపల్ ఛైర్మన్‌పదవి ఇస్తామని లక్షలు దండుకుందని, దొంగ ఓట్లకు బ్రాండ్ అంబాసిడర్‌గా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్వర్ణముఖి నదిలో వందల టన్నుల ఇసుక తరలిస్తున్నారన్నారు. ఈ బహిరంగసభలో జీడీనెల్లూరు ఇన్‌ఛార్జి థామస్, మాజీ మంత్రి అమరనాథరెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్, టిడిపి సీనియర్‌నాయకులు జిజెఎం ట్రస్ట్ అధినేత గురజాల జగన్మోహన్, జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు పులివర్తి నాని, మాజీ ఎంఎల్‌సి దొరబాబు, బిసి సెల్ రాష్ట్ర నాయకులు సిఆర్ రాజన్, చిత్తూరు మాజీ మేయర్ కఠారి హేమలత, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కాజూరు బాలాజీ పాల్గొన్నారు.



డిఎస్‌సి కోరుతున్న నిరుద్యోగులు

పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతా : డాక్టర్ థామస్

తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే జీడీనెల్లూరు నియోజకవర్గాన్ని శ్రీసిటీలా, పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతానని నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ థామస్ అన్నారు. తనను ఎంఎల్‌ఎగా, చంద్రబాబునాయుని ముఖ్యమంత్రిగా దీవించాలన్నారు. 2024 ఎన్నికల తరువాత వైఎస్‌ఆర్ కాంగ్రెస్ కనుమరుగు కావడం ఖాయమన్నారు.గాలేరు నగరి కాల్వ పనులు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తానన్నారు. బాలాజీ, స్వర్ణముఖి రిజర్వాయర్లను నిర్మిస్తామన్నారు.

భాను ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలి: వైసిపి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతిలో అభివద్ధిని అడుగడుగునా అడ్డుకుంటూ తద్వారా రాక్షసానందాన్ని పొందడం బిజెపి నేత భాను ప్రకాష్ నైజంగా మారిందని వైసిపి యువజన విభాగం నాయకుడు పసుపులేటి సురేష్ అన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు మేలు జరుగుతుందంటే భాను ప్రకాష్ రెడ్డికి నిదుర పట్టదని, నిత్యం తన స్వార్ధ రాజకీయాలకు, స్వార్థ ప్రయోజనాలకు తిరుమల తిరుపతి దేవస్థానాన్ని, తిరుపతి నగరపాలక సంస్థను వాడుకుంటూ రాక్షసానందాన్ని పొందుతున్నారన్నారు. డయల్ యువర్ కార్యక్రమంలో ముస్లిం సామాజిక వర్గానికి చెందిన అతను శ్రీవారిపై నమ్మకంతో శ్రీవారి సేవ కల్పించాలని అభ్యర్థించడం పట్ల భాను ప్రకాష్ రెడ్డి విలేకరుల సమావేశం పెట్టి కుల మతాల మధ్య చిచ్చు పెట్టడం మంచిది కాదన్నారు. శ్రీవారిపై భక్తి విశ్వాసాలు కలిగిన ఏ అన్యమతస్తుడైన శ్రీవారి సేవ చేసుకోవడానికి అర్హులని టీటీడీకి చెందిన చట్టాలు చెబుతున్నాయన్నారు. ఒకప్పుడు భాను ప్రకాష్ రెడ్డి ఆస్తులు ఎంత, ఇప్పుడు భాను ప్రకాష్ రెడ్డి ఆస్తులు ఎంతకు పెరిగాయో దీనిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్లో బిజెపి పార్టీకి సంబంధించి అభ్యర్థులు పోటీ చేస్తే లక్షల సంఖ్యలో ఓట్లు ఉన్నా 2 వేలకు మించి ఓట్లు పడడం లేదంటే ప్రజల విశ్వాసం ఎవరు పైన ఉందో భాను ప్రకాష్ రెడ్డి అర్థం చేసుకోవాలన్నారు. ఇలా ప్రతి విషయంలో భాను ప్రకాష్ రెడ్డి అడ్డు తగిలితే రానున్న కాలంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 33 వ డివిజన్ కార్పొరేటర్ దూది శివ, మద్దాలి శేఖర్, టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ వాసు యాదవ్, ఆనంద్, ముద్ర ప్రసాద్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

గంగాధర్‌పై ఫోక్సో కేసు నమోదు

మలుపు తిరిగిన విద్యార్థి ఆత్మహత్య కేసు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

విద్యార్థి ప్రశాంతి ఆత్మహత్య కేసు కీలక మలుపు తిరిగింది. నమ్మిన వ్యక్తి ప్రేమించి గర్భవతిని చేయడంతో జీర్ణించుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్టు వెల్లడయ్యింది. పోలీసుల కథనం మేరకు... గత నెల నారాయణ కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ప్రశాంతి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. దీనిపై ఈస్ట్ పోలీసులు ఆత్మహత్య కేసు నమోదు చేశారు. విద్యార్థి ఆత్మహత్యను అనుమానించిన కుటుంబ సభ్యులు ఆ విద్యార్థి పుస్తకాలను పరిశీలించారు. పుస్తకాలలో సూసైడ్ నోట్ బయట పడింది. మతి చెందిన విద్యార్థి అప్పటికే గర్భవతని బహిర్గతమైంది. విచారణ చేపట్టిన ఈస్ట్ డి.ఎస్.పి విద్యార్థి మతికి ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న ఎ.గంగాధర్ బాధ్యుడని తేల్చారు. ప్రశాంతి పట్ల గంగాధర్ వ్యవహరించిన తీరును జీర్ణించుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడయింది. మతురాలి తల్లి ఫిర్యాదు తో నిందితుడి పై ఈస్ట్ పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారు. నిందితుడు గంగాధర్ ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

ఎర్రచందనం స్మగ్లర్ల ఘాతుకానికి...

కానిస్టేబుల్ గణేష్ బలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఎర్రచందనం స్మగ్లర్ల ఘాతుకానికి టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ గణేష్ బలయ్యారు.. ఈ ఘటన తెలుసుకున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, అతని కుటుంబానికి రూ.30 లక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటించారు.

సోమవారం సాయంత్రం తిరుపతిలోని టాస్క్ ఫోర్స్ కేంద్ర కార్యాలయం నుండి విధుల నిమిత్తం టాస్క్ ఫోర్స్ ఆర్‌ఎస్‌ఐ విశ్వనాథ్, వినోద్ బందం అన్నమయ్య జిల్లా పరిధిలోని కెవి.పురం సుండుపల్లి మార్గంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఇటువైపుగా యథేచ్ఛగా ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతోందన్న సమాచారంతో గుండ్రేవారిపల్లి క్రాస్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టడానికి టాస్క్ ఫోర్స్ బందం సిద్ధమయ్యింది. తెల్లవారుజామున ఓ వాహనంలో ఎర్రచందనం దుంగలను లోడ్ చేసుకుని అతివేగంగా వస్తున్న స్మగ్లర్లకు టాస్క్ ఫోర్స్ బందం వాహనాలు తనిఖీలు చేపట్టడాన్ని గుర్తించారు. కారు వేగాన్ని అమాంతం పెంచి టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ గణేష్ మీద నుండి దూసుకెళ్లారు. ఈ హఠాత్ పరిణామం నుండి తేరుకున్న తోటి సిబ్బంది గణేష్ పరిస్థితిని చూసి హాస్పిటల్‌కు తరలించారు. పారిపోతున్న స్మగ్లర్ల వాహనాన్ని ఛేదించడానికి టాస్క్ ఫోర్స్ బందం వెంటనే అప్రమత్తమయ్యింది. వెంబడిస్తున్న టాస్క్ ఫోర్స్ బందాన్ని చూసి కారులో ఉన్న ముగ్గురు స్మగ్లర్లు దిగి తప్పించుకుని పారిపోతుండగా మిగిలిన తమిళనాడుకు చెందిన ఇద్దరు స్మగ్లర్లను మాత్రం టాస్క్ ఫోర్స్ సిబ్బంది పట్టుకున్నారు. కానీ పట్టుబడ్డ తమిళనాడు వాసులుగా చెప్పబడే స్మగ్లర్ల వివరాలను మాత్రం అధికారులు మీడియాకు తెలపడానికి నిరాకరించారు. కారులో ఏడు ఎర్రచందనం దొంగలు లభించాయన్నారు. గాయాల పాలైన కానిస్టేబుల్ గణేష్ ను ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. దీనిపై అన్నమయ్య జిల్లా ఎస్పీ కష్ణారావు, టాస్క్ ఫోర్స్ ఎస్‌పి శ్రీనివాస్ సంఘటన జరిగిన ప్రాంతాన్ని మంగళవారం మధ్యాహ్నం పరిశీలించారు.

రూ.30 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించిన సిఎం

రూ.30 లక్షలు ఎక్స్‌గ్రేషియో

గణేష్ మతి పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, 30 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియో ప్రకటించారని ఎస్పీలు తెలిపారు. పోలీస్ విభాగం నుండి గణేష్ కుటుంబానికి అందవలసిన లబ్దిని అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ మతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. టాస్క్ ఫోర్స్ డిఎస్పి చెంచుబాబు, ఇతర అధికారులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. కానిస్టేబుల్ గణేష్ స్వస్థలం ధర్మవరం. చిన్నతనంలోనే తండ్రి మృతిచెందాడు. తల్లి, ఇద్దరు తోబుట్టువులతో కలిసి కష్టించి కుటుంబానికి పెద్దదిక్కయ్యాడు. పోలీసు విభాగంలో ఉద్యోగం సంపాదించాడు. బదిలీపై తిరుపతి టాస్క్‌ఫోర్స్‌కు వచ్చి జీవకోన ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. గణేష్‌కు భార్య, ఇద్దరు పిల్లలు. గణేష్ మృతితో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది.

ప్లాస్టిక్ నిబంధనలు పాటించని షాపులు సీజ్

తిరుపతి టౌన్ : కార్పొరేషన్ పరిధిలో ప్లాస్టిక్ నిబంధనలు పాటించని షాపులను సీజ్ చేయాలని కమిషనర్ అదితి సింగ్ ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో మంగళవారం మస్టర్‌పాయింట్లు, పారిశుధ్యం, దుకాణాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై పరిశీలించారు. స్కావెంజర్స్ కాలనీ వద్ద జంతు కళేబరాలను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనానరు. అలిపిరి పోలీసు స్టేషన్ పక్కన ఉన్న కూల్‌డ్రింక్ షాపులో నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న ప్లాస్టిక్ వాడకంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షాపును సీజ్ చేయాలన్నారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్‌రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రరెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ చెంచయ్య పాల్గొన్నారు.

సమయపాలన పాటించని వారిపై చర్యలు : వీసీ

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని పరీక్షల విభాగంతో ఉపకులపతి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి మంగళవారం ఉదయం 11 గంటలకు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. సంబంధిత విభాగ అధికారులకు సమయపాలన పాటించాలని దిశానిర్దేశం చేశారు. పరీక్షల విభాగంపై వస్తున్న విమర్శలపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ప్రశ్నాపత్రాల మూల్యాంకనం, ఫలితాల విడుదల జాప్యానికి కారణాలను తెలుసుకుని, పరీక్ష జరిగిన రెండు నెలల్లో ఫలితాలు, మార్కుల జాబితాలతో సహా విద్యార్థులకు అందాలని ఆదేశించారు. సర్టిఫికేట్ ఇవ్వడంలో కావాలని జాప్యం చేసినట్లుగా తన దష్టికి వస్తే చర్యలు తప్పవన్నారు. ఈ సమీక్షాసమావేశంలో పరీక్షల డీన్ ఆచార్య కిశోర్ , పరీక్షల నియంత్రణాధికారి దామ్లానాయక్ పాల్గొన్నారు.

ప్రసూతి మరణాలు జరగరాదు : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ప్రసూతి మరణాలు జరగకుండా చూడాలని, తప్పనిసరిగా డెలివరీ ప్రోటోకాల్ పాటించాలని, ప్రసూతి మరణాలకు బాధ్యులుగా తేలితే చర్యలు తప్పవని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీషా హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రసూతి మరణాలపై సంబంధిత కుటుంబ సభ్యులతో, చికిత్స అందించిన డాక్టర్లు, అంగన్‌వాడి, ఎఎన్‌ఎం, ఆశాలతో ఆడిట్ నిర్వహణ జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ చిన్నపాటి పొరబాటుకు తావు లేకుండా ప్రసవ సమయంలో నియమావళి మేరకు వైద్యపరీక్షలు జరిపి తల్లీబిడ్డ క్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బాల్యవివాహాలు జరిపే వారిపై చర్యలు ఉంటాయాన్నరు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి, రుయా సూపరింటెంటెండ్ రవిప్రభు, డిసిహెచ్ఎస్ ఆనందరెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి జయలక్ష్మి, డిపిఎంఒ శ్రీనివాసరావు, డిఎంహెచ్ఒ అరుణ సులోచన, ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ పార్థసారథి, జిల్లా సర్వైవలేన్స్ అధికారిణి తేజేశ్వరి పాల్గొన్నారు

నిష్పక్షపాతంగా ఎన్నికలు : కలెక్టర్

తిరుపతి టౌన్ : ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీషా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో, ఈ ఆర్ ఓ లతో కలసి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ- 2024 తుది జాబితా అభ్యంతరాలపై, ఎన్నికల సన్నద్ధతపై సమావేశం నిర్వహించారు. ఒక నియోజక వర్గంలో 0.1 శాతం కు మించి తొలగించాల్సి ఉంటే సిఈఓ ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పని సరి అని తెలిపారు. కౌంటింగ్ సెంటర్ గా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరిశీలనలో ఉందని తెలిపారు. ఈ సమావేశంలో ఈ ఆర్ ఓ అదితి సింగ్, కిరణ్ కుమార్‌పాల్గొన్నారు.

'మామిడి' పూత, పిందె రాలకుండా సస్య'రక్షణ'

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మామిడిలో ఈ ఏడాది పూత ఆలస్యమైంది. ఫిబ్రవరి రెండో పక్షంలో పూత పూర్తిగా వచ్చే అవకాశం ఉంది. మామిడి ప్రతి పూలగుత్తిలో 4వేల నుంచి 6వేల వరకు పూలు ఉంటాయి. వీటిలో 95 శాతం వరకు మగ పూలే ఉంటాయి. మిగిలినవి పిందె కట్టగల ద్విలింగ పుష్పాలు. ఇందులో కూడా 50 శాతంకు మించి పూలు పిందె కట్టకనే రాలిపోతాయి. ఇవన్నీ పోను ఒక్కో గుత్తిలో 1 నుంచి 3 పిందెలు మాత్రమే కోతకు వచ్చే కాయలుగా మిగులుతాయి. మామిడిలో పిందెలు ఏర్పడి, వద్ధి చెందే దశలో చాలా పిందెలు రాలిపోతాయి. అధిక వేడి, బెట్ట పరిస్థితులు, పోషక లోపాలు, చీడలు దీనికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. ఈ సమస్యను సరిదిద్దకపోతే కాయలు చిన్నసైజులో ఉండి నాణ్యత లేక మార్కెట్‌లో ధరను కోల్పోతాయి. కాబట్టి పిందెలు ఏర్పడే దశ నుంచి మామిడిలో పై సమస్యలు రాకుండా రైతులు సరైన చర్యలు చేపట్టాలి.

పూత-పిందె దశలో మామిడి చెట్లకు నీరు పెట్టడం

మామిడి చెట్టు పూత-పిందె దశలో ఉన్నప్పుడు చెట్లకు నీరు పెట్టడం వల్ల పూత-పిందె రాలడం తగ్గుతుంది. కాయలు నాణ్యంగా పెద్ద సైజులో పెరుగుతాయి. పిందెలేర్పడిన తర్వాత వీలును బట్టి 15 రోజుల వ్యవధిలో 2 నుంచి 4 నీటి తడులు ఇవ్వడం వల్ల మంచి ఫలితాలు వస్తాయి.

చీడల నివారణ చర్యలు

మామిడిలో చిన్న పిందెలేర్పడే దశలో తామర పురుగు, పిండి పురుగులు, మచ్చ తెగులు, బూడిద తెగులు ఆశించి పంటను నష్టపరుస్తాయి. ఈ దశలో పై చీడలతో పాటు పిందెరాలుడు సమస్య అధికంగా ఉంటుంది. ఈ సమస్యలన్నింటినీ నివారించుటకు పిందె కట్టే దశల్లో పిప్రోనిల్ (లీటరు నీటికి 2 మి.లీ) లేదా ఎసిటమిప్రిడ్ (0.2గ్రా) మందుతో పాటు హెక్సాకొనజోల్ (లీటరు నీటికి 2 మి.లీ) లేదా కవచ్ (లీటరు నీటికి 2గ్రా) లేదా డైఫెన్ కొనజోల్ (లీటరు నీటికి 0.5 మి.లీ) మందును, ప్లానోఫిక్స్ అనే హార్మోను మందును 4.5 లీటర్ల నీటికి 1 మి.లీ మందు కలిపి పిచికారీ చేయాలి.

లేత పిందె దశలో చెట్లకు పోషణ

మామిడి చెట్లలో పిందెలు ఏర్పడి బఠాణీ లేదా గోళీకాయ సైజుకు వచ్చినప్పుడు అంటే మార్చి నెలలో చెట్లకు మరోసారి పోషణ ఇవ్వడం చాలా అవసరం. ఈ దశలో నీటి సౌకర్యం ఉన్న చోట్ల వయసును బట్టి చెట్టుకు 500 గ్రాముల నుంచి 1000 గ్రాముల యూరియా మరియు 500 గ్రాముల నుంచి 1000 గ్రాముల పొటాష్ ఎరువును వేసుకోవాలి. మరియు చెట్లకు 'అర్క మ్యాంగో స్పెషల్(లీటరు నీటికి 5 (గ్రా) లేదా ఫార్ములా-4(లీటరు నీటికి 2.5 (గ్రా) సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని కూడా చెట్లకు పిచికారీ చేయాలి. భూమికి ఎరువులు వేయడం వీలుకానప్పుడు లేదా నీటి సౌకర్యం లేక వర్షాధారంగా సాగుచేసే మామిడి చెట్లకు ఈ దశలో పొటాషియం నైట్రేట్(13ం0ం45 ,లీటరు నీటికి 10 నుంచి 15 (గ్రా) యూరియా(లీటరు నీటికి 10(గ్రా), అర్కమ్యాంగో స్పెషల్(లీటరు నీటికి 5(గ్రా) లేదా ఫార్ములా-4(లీటరు నీటికి 2.5 (గ్రా) సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని కలిపి పిచికారీ చేయవచ్చు.

మెరుగు భాస్కరయ్య, ఎడిఎ,
జిల్లా వనరుల కేంద్రం, తిరుపతి,

'వేడం'లో తాగునీటి తంటా

సుదూర ప్రాంతం నుంచి మోత
ఐదు బోర్లు మరమ్మతులే..

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి రూరల్

వేసవి ప్రారంభం కాకముందే తాగునీటి తంటాలు మొదలయ్యాయి. శ్రీకాళహస్తి రూరల్ వేడం పంచాయతీలో బోరు ఎండిపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నారు. వేసవి ప్రారంభమవుతున్నా ముందు జాగ్రత్తగా పాలకులు బోర్లను మరమ్మతులు చేయకపోవడంతో మహిళలకు తిప్పలు తప్పడం లేదు. వేడం పంచాయతీ దళితవాడలో వంద కుటుంబాలున్నాయి. వీరంతా రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు. ఉదయం నిద్ర లేచింది మొదలు కూలి పనులకు వెళితే మరలా తిరిగి సాయంత్రం గూటికి చేరుకుంటారు. వేడం హరిజనవాడలో వాటర్ ట్యాంక్ ఉన్నప్పటికీ ఆ నీరు ఇంటి అవసరాలకు వాడుకోవడానికి తప్ప దాహం తీర్చుకోవడానికి ఒక చుక్క కూడా పనికిరాదు. దాహం తీర్చుకోవడానికి సుమారు ఆరు బోర్లు ఉన్నప్పటికీ వాటిలో ఒక్క చేతి బోరు తప్ప మిగతా ఐదు బోర్లు మరమ్మతుకు గురై రెండు సంవత్సరాల కాలం అయి ఉంటుందని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. తాగునీటి కోసం వేయి లింగాల కోన సమీపంలో ఉన్న ఆశ్రమం దగ్గరకు వెళ్లి నీరు తెచ్చుకుంటేనే కానీ తమకు గొంతు తడవదు అని గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి ఎన్నిసార్లు అధికారులకు తమ గోడును వినిపించినా ఇంతవరకూ ఏ అధికారీ పట్టించుకున్న పాపాన పోలేదు అని వాపోతున్నారు. ఎన్నికల సమయం వచ్చిందంటే మాత్రం ఆ పార్టీ, ఈ పార్టీ అనే తేడా లేకుండా అన్ని పార్టీల వారు వచ్చి మీకు అది చేస్తాం ఇది చేస్తామని హామీలు కుమ్మరిస్తారు. కానీ ఎవరు అధికారంలోకి వచ్చినా తమ సమస్యలను పరిష్కరించే నాధుడు కరువయ్యారని గ్రామ ప్రజలు తమ గోడును వెళ్లబుచ్చుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వేడం హరిజనవాడ గ్రామ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

తాగునీటి బోర్లు మరమ్మతులు : ఆర్.క్రిష్ణయ్య

తాగునీటి బోర్లు ఐదు మరమ్మతుకు గురయ్యాయి. దీంతో మహిళలు, పిల్లలు, పెద్దలు ఆమడ దూరం వెళ్లి నీరుతెచ్చుకోవాల్సిన దుస్థితి. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. వేసవి సమీపిస్తుంది కాబట్టి యుద్ధప్రాతిపదికన బోర్లు మరమ్మతు చేసి ప్రజల దాహార్తి తార్చాలి.

మరమ్మతులు చేయిస్తాం : పావని, పంచాయతీ కార్యదర్శి

వేడం దళితవాడలో తాగునీటి బోర్లు మరమ్మతుకు గురైన విషయం వాస్తవమే. సర్పంచితో మాట్లాడి మరమ్మతులు చేయిస్తాం.

నా దృష్టికి రాలేదు : ఎంపిడిఒ, పఠాన్‌రఫీఖాన్

తాగునీటి సమస్య నా దృష్టికి రాలేదు. వెంటనే అధికారులతో ఫోన్‌లో చర్చించి రెండు రోజుల్లో బోర్లను మరమ్మతులు చేయిస్తాను. తాగునీటి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాను.

తాగునీటి మోటారుకు మరమ్మతులు

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని పిల్లేటి వారి కండ్రిగ గ్రామ పంచాయతీలో వారం రోజులుగా మంచినీటి మోటారు స్టాటరు కాలి పోవడంతో గ్రామ ప్రజలు తాగునీటి కొరతతో ఇబ్బంది పడుతుండడం చూసి ఆ గ్రామ సర్పంచి యనమల కోటమ్మ చొరవ తీసుకుని తన సొంత వ్యయంతో కాలిపోయిన మోటారు స్టార్టర్లను రిపేరు చేయించి గ్రామ ప్రజలకు మంచినీటి దాహార్తిని తీర్చారు. పంచాయతీ సర్పంచి యనమల కోటమ్మకు సేవకు తన కుమారుడైన వైసిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు యనమల ప్రసాద్ పాల్ కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్ఆర్ సేవాదళ్ జిల్లా కార్యదర్శిగా శ్రీధర్ రెడ్డి

ప్రజాశక్తి - ఓజిలి : తిరుపతి జిల్లా వైఎస్ఆర్ సేవాదళ్ కార్యదర్శిగా ఓజిలి మండలం కురుగొండ గ్రామానికి చెందిన గెడ్డి శ్రీధర్ రెడ్డి నియమితులయ్యారు. నూతనంగా నియమితులైన వైయస్సార్ సేవాదళ్ జిల్లా కార్యదర్శి గెడి శ్రీధర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో, నిజాయితీగా నిర్వహించి వైసిపి గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు. వైయస్సార్ సేవాదళ్ జిల్లా కార్యదర్శిగా గెడి శ్రీధర్ రెడ్డిని నియమించడం పట్ల కురుగొండ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడండి: టిడిపి

ప్రజాశక్తి -చిట్టమూరు: వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలని టిడిపి చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పేర్కొన్నారు. మండలంలోని గుణపాటిపాలెంలో స్థానిక నాయకులు నరమాల మోహనయ్య, సుబ్రహ్మణ్యం రెడ్డి, అంకబాబు, హరి, కలికిరి సుబ్రహ్మణ్యంలతో కలిసి మంగళవారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. మినీ మేనిఫెస్టోను వివరిస్తూ కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కామిరెడ్డి సునీల్ రెడ్డి, గుంపర్ల చిన్నారావు, మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, కాపులూరు చెంచు రామాచారి, మోహన్ రెడ్డి, కల్లూరు మణి, సిహెచ్ మురళీధర్, శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌సిపురం ఎంపీడీవోగా కే ప్రత్యూష

ప్రజాశక్తి -రామచంద్రాపురం: రామచంద్రాపురం ఎంపిడివోగా కె ప్రత్యూష మంగళవారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. సాధారణ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో నెల్లూరు జిల్లా కోట గూడూరు మండలం నుండి రామచంద్రాపురం మండ లానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికల నిబంధనలు పంచాయతీ కార్యదర్శులు తప్పక పాటించాలని కోరారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

పల్లంటి రాంబాబును పరామర్శించిన నేదురుమల్లి

ప్రజాశక్తి - బాలాయపల్లి : బాలాయపల్లి సహకారం సంఘం అధ్యక్షుడు పల్లంటి రాంబాబు నాయుడు అత్త తాళ్లూరు సుబ్బమ్మ సోమవారం మృతి చెందారు. మంగళ వారం తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వారిని పరమ ర్శించారు. రాంబాబు కుటుంబం పార్టీ కోసం విశేష సేవలు చేశారని తెలిపారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు వెందోటి కార్తీక్ రెడ్డి, రాష్ట్ర అధికార పార్టీ అధ్యక్షురాలు రాయి దేవి చౌదరి, బాలాయపల్లి మండల ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు రాయి. రమేష్ నాయుడు, వెంగ మాంబపూరం గ్రామ సర్పంచ్ బాపనపల్లి. వెంకట సుబ్బయ్య, నడింపల్లి.భాస్కర్ నాయుడు పాల్గొన్నారు.

జనసేన ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి -గూడూరు రూరల్: గూడూరు నియోజకవర్గ జనసేన పీవోసి కే మోహన్, పట్టణ అధ్యక్షులు ఇంద్రవర్దన్ కుమార్ గూడూరు పురపాలక సంఘంలోని అడివి కాలనీలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రాంతం గూడూరు పురపాలక సంఘం పరిధిలో కలిసినప్పటి నుంచి ఇప్పటివరకు సరైన రహదారులు, తాగు నీరు ,విద్యుత్ సౌకర్యం ,డ్రైనేజీ వంటి కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయలేకపోవడం శోచనీయమని మోహన్ అన్నారు. పట్టణ అధ్యక్షులు ఇంద్రవర్దన్ మాట్లాడుతూ కనీస మౌలిక వసతులు కూడా కల్పించలేకపోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు అవినాష్, విష్ణు, రాజశేఖర్, రఘు ,సనత్ ,కుమార్ ,వసంత్ రసూల్ ,శివ, వెంకటరమణ శ్రీనివాసులు, ప్రవీణ్, వాసు పాల్గొన్నారు.

రామ్‌కుమార్‌రెడ్డిని కలిసిన ఎస్ఐ

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : వెంకటగిరి రెండవ యస్ఐ జీత్యా నాయక్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డ్ ఛైర్మన్, తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు, వెంకటగిరి సమన్వయకర్త నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

డాక్టర్ పి శరత్ చంద్రకు దుబాయ్ ఆహ్వానం

ప్రజాశక్తి - క్యాంపస్ : దుబాయ్ లోని గ్లోబల్ విలేజ్ లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు భరతనాట్య ప్రదర్శనకు తిరుపతికి చెందిన ప్రముఖ భరతనాట్య కళాకారులు డాక్టర్ పి శరత్ చంద్రకు గ్లోబల్ విలేజ్ కమిటీ నుంచి ఆహ్వానం అందింది. ఈ మేరకు వారు 7వ తేదీ చెన్నై నుంచి దుబాయ్ బయలుదేరుతున్నట్లు శరత్ చంద్ర తెలిపారు. దేశ విదేశాల్లో భారతీయ కళలను ప్రదర్శిస్తూ, భారతీయ సంస్కృతి సంప్రదాయ ప్రాచీన కళలను వాటి విశిష్టతను ప్రపంచ దేశాలకు భారతదేశం గొప్పతనాన్ని తన వంతు భాగంగా తన నృత్యంతో తెలపడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ అవకాశం కల్పించిన గ్లోబల్ విలేజ్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

అర్చకులకు పునశ్చరణ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్ : టీటీడీ ఆలయాల అర్చకులకు శ్రీ వేంకటేశ్వర ఉద్యోగుల శిక్షణ సంస్థ(శ్వేత) ఆధ్వర్యంలో మూడు రోజుల పునశ్చరణ తరగతులు మంగళవారం తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎస్వీ వేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ పునశ్చరణ తరగతులు అర్చక వ్యవస్థ పటిష్టానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. శ్వేత సంచాలకులు భూమన్ మాట్లాడుతూ ఇలాంటి పునశ్చరణ తరగతుల ద్వారా అర్చకులు పాండిత్యాన్ని సంపాదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వేణుగోపాల దీక్షితులు అనేక విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ వైఖానస ఆగమ సలహాదారు పి సీతారామాచార్యులు, టీటీడీ ఆలయాల వైఖానస అర్చకులు పాల్గొన్నారు.

కాపుద్రోహిగా మిగులుతారు : ఒవి రమణ

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం) : జనసేన, టిడిపి పొత్తుతో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తూ సంకీర్ణ ప్రభుత్వాన్ని రాష్ట్రంలోఏర్పాటు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తుంటే కాపుల్లో చీలికలు తెచ్చేలా హరిరామ జోగయ్య తీరు ఉందని టిటిడి మాజీ బోర్డు సభ్యులు ఒవి రమణ చురకలంటించారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ స్వార్థ ప్రయోజనాల కోసం కాపుల్లో చీలికలు తెస్తే కాపు ద్రోహిగా మిగిలిపోతారని హరిరామ జోగయ్యకు సూచించారు. జోగయ్య రాసిన లేఖలతో ప్రసార మాధ్యమాల్లో అనవసరమైన చర్చలు జరుగుతున్నాయని, ఇకనైనా హరిరామ జోగయ్య తన వయసుకు తగ్గట్టుగా నడుచుకోవాలని హితవు పలికారు.

పోలీస్ శాఖకు 50 హీరో మోటార్స్ బైక్‌లు అందజేత

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ప్రముఖ ద్విచక్ర వాహనాల కంపెనీ అయిన హీరో మోటార్స్ 50 ద్విచక్ర వాహనాలను పోలీస్ శాఖకు విరాళంగా అందజేసింది. స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో మంగళవారం హీరో మోటార్స్ కార్పొరేట్ హెడ్ కిరణ్, పృథ్వీ హీరో షో రూమ్ ఎండి మోహన్ రెడ్డి హీరో మోటార్స్ యాజమాన్యం తరపున కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అధునాతన 50 హీరో గ్లామర్ ద్విచక్రవాహనాలను జిల్లా పోలీసు శాఖకు అందించారు. ఈ కార్యక్రమంలో పృథ్వీ హీరో షో రూమ్ ఎండి మోహన్ రెడ్డి, హీరో మోటార్స్ కార్పొరేట్ హెడ్ కిరణ్, అదనపు ఎస్పిలు వెంకట్రావు, కులశేఖర్, విమల కుమారి, రాజేంద్ర, శివరామిరెడ్డి పాల్గొన్నారు.

క్రికెట్‌కు సహకరించాలని ప్రత్యేక ప్రతిభావంతుల వినతి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ప్రత్యేక ప్రతిభావంతుల క్రికెట్ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారాన్ని అందించాలని, తద్వారా తమ నైపుణ్యాన్ని ప్రదర్శించుకోవడానికి వీలవుతుందని ఏపీ ప్రత్యేక ప్రతిభావంతుల క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు భీమాస్ అశోక్, కార్యదర్శి క్రికెట్ టీం కెప్టెన్ వసంత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రెజరర్ రామిరెడ్డి, ఐబిటి స్పోర్ట్స్ కార్యదర్శి షేక్ శంషాద్ బేగంతో కలిసి మాట్లాడారు.

కెరీర్ గైడ్స్‌పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక హిమజ డిగ్రీ కళాశాలలో కెరీర్ పై అవగాహన సమావేశం కళాశాల ప్రిన్సిపాల్ లోకనాథం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సెట్విన్ కు డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ చెందిన కే మోహన్ కుమార్ ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలకు ఎంపిక లేకపోతున్నాయని కౌటల్య సంస్థ లలితా రెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులు కోఆర్డినేట్ లా ఇంగ్లీష్ ఉద్యోగ అవకాశాలకు పొందవచ్చని తెలిపారు . లోకనాథరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సివిల్, వాటి పోటీ పరీక్షలకు తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పురుషోత్తం, అధ్యాపకులు పాల్గొన్నారు.

తిరుపతి ఎన్సిసి గ్రూప్ కు పతకాల పంట

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తిరుపతి ఎన్ సి సి బృందం ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రధాని చేతుల మీదుగా అవార్డును అందుకుందని 29 ఏపి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ మనీష్ ఆస్తాన ఓ ప్రకటనలో తెలిపారు. రిపబ్లిక్ పెరేడ్లో ఎన్సిసి తిరుపతి గ్రూప్లో వివిధ విభాగాలకు చెందిన 10 మంది కేడెట్లు పాల్గొని తమ ప్రతిభను చాటారన్నారు. జి లోహిత్, చిట్టేష్ రావ్ లు ఈక్వెస్ట్రియన్ ఈవెంట్లలో బంగారు పతకాలు సాధించగా, ఎయిర్ విభాగంలో ఆ విభాగం కేడెట్ తరుణ్ తేజ కాంస్య పతకాన్ని స్వంతం చేసుకున్నాడన్నారు.

కరుగుతున్న కొండ

- తరలుతున్న గ్రావెల్ తవ్వకాలు
- రియల్ ఎస్టేట్ వ్యాపారినిర్వాకం
- నిద్రావస్థలో అధికారులు

ప్రజాశక్తి- నారాయణవనం: పచ్చని కొండలు కొందరు అక్రమార్కుల వల్ల కరిగిపోతున్నాయి. గ్రావెల్ తవ్వకాల కారణంగా కొండలు, గుట్టలు స్వరూపం మారిపోతున్నాయి. పచ్చని చెట్లు కనుమరుగవుతున్నాయి. గ్రావెల్ తవ్వకాలను అడ్డుకోవాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో కొండలు స్వరూపం కోల్పోయే ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి.

నారాయణవనం మండలంలో అనుమతులు లేకుండా గ్రావల్ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతూ తరలిపోతున్నాయి. ఓ రైతు తన సొంత పొలంలో గ్రావెల్ తోలుకోవాలంటే సంబంధించిన శాఖ దగ్గర అనుమతులు తీసుకోవాల్సి వుంది. అయితే అలాంటి అనుమతులు ఏమీ లేకుండా రాత్రికి రాత్రే అక్రమంగా తవ్వకాలు చేసి ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారికి అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

నారాయణవనం హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుడు ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా కొండల నుండి, రైతుల పొలాల నుండి గ్రావెల్‌ను తరలిస్తున్నాడు. రోజు రోజుకి గ్రావెల్ రవాణా అనుమతులు లేకుండా యథేచ్ఛగా తరలి స్తున్నారు. వీరిపై చర్యలు తీసుకునే నాథుడే కరువయ్యారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు స్పందించలేదు..

మండల శాఖల అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. అధికారుల నిర్లక్ష్యం వల్లే అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారని పదేపదే విమర్శలు వెలు వెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వారిపై కఠినమైన చర్యలు తీసు కోవాలని స్థానికులు కోరుతున్నారు.

గ్రావెల్‌ను అక్రమంగా తరలిస్తున్న దృశ్యం

ఆర్‌టిసి బస్సు బోల్తా
27 మందికి గాయాలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: నాయుడుపేట- పూతలపట్టు ప్రధాన రహదారిలోని తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ డెయిరీ సమీపంలో మంగళవారం ఆర్టీసీ బస్సు బోల్తా పడిన ఘటనలో 27 మందికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. చిత్తూరు డిపోకు చెందిన తిరువన్నామలై నుండి తిరుమలకు వెళుతున్న ఆర్టీసీ బస్సు మంగళవారం వేకువ జామున తిరుపతి సమీపంలోని బాలాజీ డెయిరీ వద్దకు చేరుకుంది. అదే సమయంలో వన్ వే మార్గంలో వెళుతున్న బస్సు ఎదురుగా ఓ టిప్పర్ ఎదురుగా రావడంతో అప్రమత్తమైన డ్రైవర్ చాకచక్యంగా పక్కకు తిప్ప డంతో, బస్సు అదుపుతప్పి బోల్తా కొట్టింది. బస్సులో 42 మంది ప్రయాణిస్తుండగా 27 మందికి గాయాలు అయ్యాయి. నిద్రలో ఒక్కసారిగా బస్సు కుదుపుకు గురవడంతో ప్రయాణికులు ఆర్తనాదాలు చేశారు. దీంతో సమీపంలోని ప్రజలు హుటా హుటిన బస్సు వద్దకు చేరుకుని బస్సులో ఉన్న ప్రయాణికులను బయటకు తీశారు. అసలే చీకటి, పైగా గాయాలతో ప్రయాణికులు ఉండడంతో ఎవరికి ఏమైందో తెలియని పరిస్థితి నెలకొంది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న తిరుపతి రూరల్ పోలీసులు హుటా హుటాన సంఘటన స్థలానికి చేరుకొని, గాయపడిన 27 మందిని రుయా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో డ్రైవర్ అప్రమత్తతతో వ్యవహరించడంతో ప్రయాణికులు గాయాలతో బయటపడ్డారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన ప్రయాణికులు

'నులిపురుగుల నిర్మూలన'ను విజయవంతం చేయండి: కలెక్టర్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: జిల్లాలో ఈ నెల 9వ తేదీ చేపట్టే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీషా వైద్య ఆరోగ్యశాఖ, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఫిబ్రవరి 9న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రచార పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ అవగాహన పోస్టర్లను అన్ని గ్రామ సచివాలయం, విద్యా సంస్థలలో, వైద్య శాలల్లో ప్రదర్శించి బాలల లో అవగాహన కల్పించాలని కోరారు. చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం, శౌచాలయానికి వెళ్లి వచ్చాక చేతులను శుభ్రంగా కడుక్కోవడం ద్వారా, పరిశుభ్రతను పాటించడం ద్వారా నులిపురుగుల బారిన పడకుండా నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ యు.శ్రీహరి, అడిషనల్ డిఎంహెచ్‌ఓ అరుణ సులోచన, డిపిఎంఓ శ్రీనివాస రావు, జిల్లా సర్వైలెన్స్ అధికారిని తెజేశ్వరి, రాష్ట్రీయ బాల్ స్వస్థ కార్యక్రమం ప్రాజెక్ట్ అధికారిని డాక్టర్ పద్మావతి, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జయలక్ష్మి, డిఈఓ వి.శేఖర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య పాల్గొన్నారు

తిరుపతి తప్పక రాజధాని అవుతుంది: చింతా మోహన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని అవుతుందని, ఈ విషయాన్ని బ్రహ్మం గారు తన కాలజ్ఞానంలో పేర్కొన్నారని తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ అన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందని, చదువుకున్న నిరుద్యోగులు మద్యం దుకాణాల్లో పనిచేయడానికి సిద్ధపడ్డారంటే పరిస్థితి తీవ్రత ఇట్టే అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలోనే కాక దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తామని కలలు కంటోందన్నారు. సమావేశంలో నాయకులు యార్లపల్లి గోపి పాల్గొన్నారు.

సమ్మె ఒప్పంద జీవోలు అమలు చేయాలి

- సీఐటియూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : సమ్మె కాలంలో కుదిరిన ఒప్పంద జీవోలు వెంటనే జారీ చేయాలని కోరుతూ సీఐటియూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మె పోరాటం విరమించి నెల రోజులు కావస్తున్న జీవోలు జారీ చేయడంలో ప్రభుత్వం ఆలసత్వాన్ని నిరసిస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సిఐటియు ధర్నా చేపట్టిందన్నారు. సమ్మె ముగింపు రోజు జరిగిన ఒప్పందాల మేరకు జీవోలను రెండు లేదా మూడు రోజుల్లో జారీ చేస్తామని నాడు 'గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్' అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్ , సెమీ స్కిల్డ్ జీతాలు చెల్లింపు విషయమై ఇప్పటి వరకు మినిట్స్ కాపీతో పాటు ఒప్పందం కుదుర్చుకున్న జీవోలు జారీ చేయలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కాలయాపన వీడి తక్షణమే జీవోలను జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఏవో కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు బి రమేష్, కార్యదర్శి దారా కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు పెంచల ప్రసాద్, (పిపి) బి మురళి, శ్రామిక మహిళా సంఘం అధ్యక్షురాలు బి ప్రభావతి, కార్యదర్శి సంపూర్ణమ్మ , రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, సిఐటియు పట్టణ అధ్యక్షులు బివిరమణయ్య, కార్యదర్శి సురేష్, బిప్రసాద్ పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

జిల్లా ఇన్స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేద్దాం: డీఈవో

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: జిల్లా స్థాయి ఇన్స్పైర్ మనక్ వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతానికి ప్రధానోపాధ్యాయులు పీడీలు ఉపాధ్యాయులు కృషి చేయాలని డిఇఓ డాక్టర్ శేఖర్ అన్నారు. పట్టణంలోని ఆర్‌పిబిఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం శ్రీకాళహస్తి తొట్టంబేడు మండలాల్లోని ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ఈనెల 10, 11తేదీల్లో రెండు రోజులపాటు శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్పీబీఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వ హించినట్లు పేర్కొన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్ విజయవంతానికి అవస ర మైన కమిటీలను ఏర్పాటు చేశారు. కమిటీలకు విధులను కేటాయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ భాను ప్రసాద్, సిఎంఓ సురేష్, ఎంఈఓలు భువనేశ్వరి, బాలయ్య, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో శేఖర్

ప్రభుత్వ భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి -వెంకటగిరి: స్థానిక త్రిభువని సెంటర్‌లో ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు, తహశీల్దారుకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ మంగళవారం వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వెంకటగిరి మున్సిపల్ ఛైర్ పర్సన్ నక్కా భానుప్రియ మాట్లాడుతూ స్థానిక త్రిభువని సెంటర్‌లో మీ సేవ కేంద్రానికి పక్కన ఆనుకొని ఉన్న సర్వేనెంబర్ 227 లో 0. 40 సెంట్లు ప్రభుత్వ భూమి చాలా కాలంగా ఉంది. ప్రస్తుతం పరిణామాల దృష్ట్యా ఆ భూమిని కొందరు వ్యక్తులు ప్రైవేటు భూమి అనుకుని సదరు భూమిని ఆక్రమించారు. దీనిపై తక్షణమే విచారణ జరిపించి ప్రభుత్వ భూమి ఆక్రమణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ బాలయ్య, 17వ వార్డ్ కౌన్సిలర్ పూజారి లక్ష్మీ విప్, 3వ వార్డ్ కౌన్సిలర్ ప్రభావతి, 4వ వార్డ్ కౌన్సిలర్ నారాయణ, 9వ వార్డ్ కౌన్సిలర్ కళ్యాణి, 14వ వార్డ్ కౌన్సిలర్ శంకరయ్య, 18వ వార్డ్ కౌన్సిలర్ విజయ లక్ష్మి, 19వ వార్డ్ కౌన్సిలర్ వహీదా, వైసిపి నాయకులు చింతపట్ల మురళి, తూపటి శ్రీను పాల్గొన్నారు.

16న సమ్మెను జయప్రదం చేయండి: సీఐటియూ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఈ నెల 16వ తేదీ నిర్వహించనున్న బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటియూ నాయకులు కోరారు. గూడూరు మార్కెట్ సెంటర్‌లో సీఐటియూ ఆటో కార్మికుల జనరల్ బాడీ సమావేశం మంగళవారం సీఐటియూ కార్యాలయంలో వి కోటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటియూ ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బివి రమణయ్య మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత 2023 చట్టంలోని డ్రైవర్ల మెడకు ఉరితాడుగా మారుతున్న 106(1), 106(2) సెక్షన్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఆయన కోరారు. హిట్ అండ్ రన్ పేరుతో డ్రైవర్ కు 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధిస్తారన్నారు. ఈ ప్రమాదకరమైన చట్టం రద్దు చేయాలని ఈ నెల16న దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మెలో రవాణారంగ కార్మికులు తప్పనిసరిగా పాల్గొని బందును జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ చట్టం వల్ల ఆటో కార్మికులు వేలాది కుటుంబాలు రోడ్ల పాలవుతాయని, కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మోటార్ వెహికల్ యాక్ట్ వెంటనే రద్దు చేసి రవాణారంగ కార్మికులను ఆదుకోవాలని కోరారు. సీఐటీయూ ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహి స్తారని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా బంద్‌ను విజయ వంతం చేయాలని కోరారు. ప్రభు త్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం ఆపాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని పేర్కొన్నారు. కార్మికు లకు వ్యతిరేకంగా పాల్పడుతున్న ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత చట్టం ఏర్పాటు చేయాలని, అన్ని రకాల వస్తువులపై జిఎస్‌టిని ఉప సంహరించుకోవాలని ఆయన డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వి కోటయ్య, కార్యదర్శి బి రమేష్, బల్లి పెంచలయ్య, వెంకటేశ్వర్లు, దినేష్, జి సుధాకర్, పి మహేష్ రఫీ, సురేంద్ర పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బివి రమణయ్య

అందరికీ ఆరోగ్య సేవలే లక్ష్యం: డాక్టర్ చైతన్య

ప్రజాశక్తి -దొరవారిసత్రం: అందరికీ ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి చైతన్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వేణుంబాక విలేజ్ హెల్త్ క్లినిక్ సమీపంలో జగనన్న ఆరోగ్య సురక్ష (2.0) రెండవ విడతవైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు స్టీఫెన్ నవీన్, చైతన్యలు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందించారు. వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి చూపులో లోపాలున్న పలువురిని పరీక్షించి కంటి వెలుగు పథకం ద్వారా అద్దాల కు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో సూప రింటెండెంట్ రఘురామయ్య, వైద్య సిబ్బంది సిహెచ్ఓ సంపూర్ణమ్మ, పి హెచ్ ఎన్ పద్మావతి, ఆప్తమాలజిస్ట్ లలిత్ కుమార్, హెల్త్ సూపరువైజర్స్ మైథిలి, గోపికిరణ్, ఎంఎల్ హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్ మురళి, వేణుంబా క విలేజ్ హెల్త్ క్లినిక్ మెడికల్ స్టాఫ్ అమరావతి, పావని, సుధాకర్, ఆశ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

మామిడిలో సస్యరక్షణతోనే అధిక దిగుబడులు

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: మామిడిలో పూత మొగ్గదశ మొదలుకొని గోళికాయదశ వరకు నెలల వారిగా క్రమం తప్పకుండా సస్యరక్షణ చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల హార్టికల్చర్ అధికారి శివకుమారి రైతులకు సూ చించారు. మంగళవారం గోటూరు వాండ్లపల్లి గోటూరు రాధమ్మ, భాకరాపేట బొడ్డు చెంగల రాయలు, అరికెలవారిపల్లి అరికెల రామక్రిష్ణారెడ్డి మామిడి తోటలను వారు పరిశీలించి తగు సూచనలిచ్చారు. పూత మొగ్గదశలో తేనె మంచు పురుగు, బూడిద తెగులు, మసి తెగులు ఆశిస్తుందని ఇందుకు మోనోక్రొటోఫాజ్ 1.6 మిల్లీలీట్ల మందు ద్రావణానికి మ్యాంకోజెబ్ 2 గ్రా. ల పొడి మందును లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేసి నివారించుకోవాలని సూచించారు. సస్యరక్షణ , సరైన యాజమాన్య పద్ధతులు చేపడితే మంచి దిగుబడులు గణనీయంగా సాధించవచ్చని సూచించారు.

మామిడి తోటను పరిశీలిస్తున్న శివకుమారి

CONTRACT AGREEMENT MISSING

It is hereby informed to General Public that Original Contract Agreement entered between M/s. Apache Foot Wear India Pvt. Ltd., Mambattu and M/s. Garuda Traders Rep. by it sole Proprietor N. Praveen dt:21.04.2018 (unregistered) was misplaced and lost in handing over times in office and untraceable against our best efforts. Hence it is here by requested if the documents found can be handover to the below mentioned address.

M/s.Apache Foot Wear India Pvt. Ltd.,
Mambattu Village,
Tada Mandal, Tirupathi District.
Contact Phone Number:
Ph: 7799708794/9177777150

CONTRACT AGREEMENT MISSING

It is hereby informed to General Public that Original Contract Agreement entered between M/s. Apache Foot Wear India Pvt. Ltd., Mambattu and M/s. KGN Traders. Rep. by it sole Proprietor Sd. Shafi. dt:20.04.2018 (unregistered) was misplaced and lost in handing over times in office and untraceable against our best efforts. Hence it is here by requested if the documents found can be handover to the below mentioned address.

M/s.Apache Foot Wear India Pvt. Ltd.,
Mambattu Village,
Tada Mandal, Tirupathi District.
Contact Phone Number:
Ph: 7799708794/9177777150

క్రైం న్యూస్

కారు బోల్తా -ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-పాకాల: మండలంలోని ఇరుగురంగయ్యగారిపల్లి సమీపంలో కారు అదుపుతప్పి బోల్తా పడ్డ సంఘటన మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. కారులో ప్రయాణికులు బెంగళూరు నుండి తిరుమలకు వెళుతుండగా మార్గమధ్యంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో సంజయ్ పూరి(61), దివ్య పూరి (30), రత్న పూరి(60)లకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని 108లో తిరుపతి రుయాకు తరలించారు. పాకాల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హోటల్‌లో ప్రైవేటు ఉద్యోగి మృతి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: విజయవాడకు చెందిన ఓ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ ఉద్యోగి తిరుపతి హోటల్లో అనుమానస్పదంగా మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు ..విజయవాడకు చెందిన దుర్గాప్రసాద్ (39) చోళ మండలం ఫైనాన్స్ కంపెనీకి లీగల్ అడ్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఫైనాన్స్ కంపెనీ పనిమీద తిరుపతికి వచ్చిన అతను హోటల్ కెన్సస్ 209 రూమ్‌లో దిగాడు. మంగళవారం దుర్గాప్రసాదుకు ఫోన్ చేసినా తీయకపోవడంతో, వారు హోటల్ వద్దకు చేరుకొని హోటల్ సిబ్బందితో కలిసి మాస్టర్ తాళంతో గది తలుపులు తీశారు. గదిలో నిర్జీవిగా పడి ఉన్న దుర్గాప్రసాదును రుయా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని భార్య భవాని ఫిర్యాదు మేరకు ఈస్ట్ పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, బంధువులకు అప్పగించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి
మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు కథనం మేరకు గేట్ పుత్తూరు పట్టణానికి చెందిన ఎం బి గుణశేఖర్ కుమారుడు శరవణ (40) రూరల్ మండలం తిరుమల కుప్పం గ్రామానికి చెందిన నరేష్ మోటార్ సైకిల్ పై పుత్తూరు నుంచి నగిరి వైపు వెళుతుండగా మార్గమధ్యంలో అదుపుతప్పి కింద పడి తలకు తీవ్ర గాయాలు అవడంతో. శరవణ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి నరేష్ తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని 108 సాయంతో పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాలు తీవ్రంగా ఉండడంతో తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని తిరుపతి హాస్పిటల్ కి తరలించారు. మృతి దేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ శిక్ష

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ శిక్ష విధించినట్లు ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 జూన్ 26 రాత్రి వేళలో సురేంద్ర ఆసుపత్రికి సమీపంలో, తిరుపతి–చంద్రగిరి రహదారికి దక్షిణం వైపు ఒక గుర్తు తెలియని వ్యక్తి హత్యకు గురైనట్లు గుర్తించి, చెర్లోపల్లి విఆర్ఓ శ్యామల 27వ తేదీ తిరుపతి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసిందన్నారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేశామన్నారు. ఈ దర్యాప్తులో తిరుపతి రూరల్ పోలీసులు కడప జిల్లా సంధ్యాల నోటుకు చెందిన బెల్లం ఏసును నిందితుడుగా గుర్తించారు. పోలీసుల విచారణలో నిందితుడు, మృతుడు చెర్లోపల్లి పరిసర ప్రాంతాలలో చిత్తు కాగితాలు ఏరుకొని జీవించేవారని, ఇద్దరి మధ్య పాత గొడవ కారణంగా సురేంద్ర ఆసుపత్రి సమీపంలో ఆ వ్యక్తి నిద్రిస్తున్న సమయంలో బండ రాయితో తల పైన కొట్టి హత్య చేశాడన్నారు. కోర్టులో మంగళవారం తుది తీర్పు ఇచ్చిందని తెలిపారు. 10 వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి టి రామచంద్రుడు, నిందితుడు బెల్లం ఏసు కు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానాను విధిస్తూ తీర్పు వెలువరించారన్నారు. ఈ కేసులో ఆధారాలు బహిర్గతం చేసి నిందితుడికి శిక్ష పడేలా చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి –చంద్రగిరి రైల్వే ట్రాక్ పడమర రైల్వే స్టేషన్ పోస్ట్ నెంబర్ 102 /24 –26 మధ్య మంగళవారం ఉదయం కేరళ ఎక్స్‌ప్రెస్ ఎదురుగా నిలబడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తిరుపతి సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు తిరుపతి పద్మావతి నగర్ లో నివాసం ఉంటున్న బి. శ్రీను (27) ఓ ప్రైవేటు మొబైల్ షాప్ లో పని చేస్తున్నాడు. ఇతను మంగళవారం ఉదయం కేరళ ఎక్స్‌ప్రెస్ ఎదురుగా నిలబడి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు శీను వద్ద లభించిన సూసైడ్ నోట్ ఆధారంగా బంధువులకు సమాచారం ఇచ్చారు. 'తన చావుకు ఎవరు కారణం కాదని, తనకు బ్లడ్ క్యాన్సర్ వుందని మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఆ లేఖలో ఉంది. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయా ఆసుపత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టారు.

పంట పొలాల్లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు మండలం దుర్గి పేరి గ్రామ పరిసర ప్రాంతంలో పంట పొలాల్లో 40–45 ఏళ్ల మధ్య వయసు వున్న ఒక గుర్తు తెలియని వ్యక్తి వేప చెట్టు కొమ్మకు తన చొక్కా తో ఉరి వేసుకున్నాడు. మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికివచ్చి స్థానిక వీఆర్వో వద్ద రిపోర్ట్ తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు. వ్యక్తి ఆనవాళ్లు ఎవరైనా గుర్తిస్తే ఏర్పేడు సీఐ 9440900729 నెంబరుకు సమాచారం అందించాలని పోలీసులు పేర్కొన్నారు.

IN THE COURT OF THE 7TH ADDITIONAL DISTRICT JUDGE::GUDUR
GOP No.4/2024

In the matter of the minior Vakati Suhas Reddy, S/o. Late Vakati Krishna Reddy, aged about 14 years, Hindu, Student, R/o. Door No.2-133, Kuchiwadapalem Village, Naidupeta Mandal, Tirupati District, A.P.

(In the matter of permisssion to the petitioner to sell the petition schedule sale of the house site belonging to the minor)

Vakati Bhargavi, W/o. Late Krishna Reddy, Hindu, House Maker, aged about 42 years R/o. at Door No.2-133, Kuchiwadapalem Village, Naidupeta Mandal, Tirupati District. **...Petitioner**

Vs

Nill **... Respondent**

జనరల్ నోటీసు

పై నెంబరు పిటీషనర్‌కు మైనరు కుమారుడు అయిన వాకాటి సుహాస్‌రెడ్డి ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని (1/2 భాగం) మైనరు తరపున తల్లి గారైన వాకాటి భార్గవి ఇతరులకు విక్రయించటకు పర్మిషన్ కోరుతూ పిటీషనరుపై తెలిపిన కోర్టులో GOP No.4/2024ను దాఖలు చేసి వున్నందున సదరు పిటీషన్ విషయమై ఎవ్వరికైన అభ్యంతరములు ఉన్న యెడల తేది 25.03.2024న ఉదయం 10:30 గం॥లకు పై తెలిపిన కోర్టు నందు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల పై కేసు పరోక్షమున తీర్మానించునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE

Thirupati District previously S.P.S.R. Nellore District, Naidupet Sub-Registration Naidupet Town and Mandal, Naidupet Municipality, Vinnamala Grama Majara, 4th Ward, 6th Block, Armugam Nagar, towards South Door No.4-6-16, Ptta No.291, Survey No.312 and 313 మొత్తం విస్తీర్ణం ఎ-2-12 సెంట్లు, మొత్తం రెండు సర్వే నెంబర్లలలో ఎ. 2. 86 సెంట్లు విస్తీర్ణంలో క్రింది తెలిపిన హద్దులలో

East : 16 Feet Width Road,
South : House Site of Vatturuchem Chenchu Krishnaiah
West : House Sites of Sathamichina Munemma and Shaik Karimulla
North : House and House Site of M.Penchalamma

MEASUREMENT

East : 32 Feet
South : 63 Feet
West : 32 Feet
North : 62 Feet

House site of total extent of 2008 Sq.Ft. or 223 1/9 Sq Yards or 187.41 Sq.Meters within the above boundaries 1/2 share the minor ward Vakati Suhas Reddy.

పసల చెంగయ్య, B.Com, LL.B.
పిటీషనరు తరపు న్యాయవాది
నాయుడుపేట, సెల్ : 7382020663